# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 09 జూన్, 2024 | పేజీలు : 03


## బాకీసొమ్ము కోసమే ఉద్యోగిహత్య



వివరాలు మెయిన్‌లో...

# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి..

### 21 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష రాయనున్న 8,223 మంది అభ్యర్థులు..
### ఒక నిమిషం ఆలస్యమయిన నిబంధనలు అమలు..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్షలకు ఏర్పాట్లను జిల్లా అధికారులు పూర్తి చేశారు.సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసిన 21 పరీక్ష కేంద్రాల్లో 8,223 మంది భ్యర్థులు పరీక్ష రాయనున్నారు.పరీక్ష రాసే అభ్యర్థులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేవారు.ఎక్కడ అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేస్తు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

**9 గంటల నుండి పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి..**

ఐడెంటిఫికేషన్ అధికారులు పరీక్ష కేంద్రాల్లోకి వచ్చే అభ్యర్థుల హాల్ టికెట్‌లను పరిశీలించిలోపలికి పంపించనున్నారు.పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు పరీక్షహాల్ మేయిన్ గేట్ వద్ద క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు లోపలికి పంపించనున్నారు.

**పరీక్ష కేంద్రాల వద్ద 360 డిగ్రీ ఆవరణలో పటిష్టమైన బందోబస్తు..**

పరీక్ష కేంద్రాల చుట్టు 360 డిగ్రీ ఆవరణలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసి పరీక్షలు ప్రవాంత వాతవరణంలో జరిగే విధంగా పోలీసులు చర్యలు చేపట్టారు.

**పరీక్ష కేంద్రాలు..**


ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాల,ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మెదక్ రోడ్డు,ఓయూ పిజి కాలేజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పక్కన,ప్రతిభ జూనియర్ కళాశాల మెదక్ రోడ్డు,న్యూ జనరేషన్ జూనియర్ కళాశాల మెదక్ రోడ్డు,ప్రభుత్వ గల్స్ పాఠశాల కోర్టు వెనక,శ్రీ చైతన్య పాఠశాల రంగధాంపల్లి,టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ మిట్టపల్లి గ్రామ శివారు,సురభి మెడికల్ కళాశాల మిట్టపల్లి,,అంబిటాస్ హైస్కూల్ భరత్ నగర్,బ్రిలియంట్ మైండ్స్ ఆండ్ రిసోర్స్ కాలేజ్ బ్లాక్ ఆఫీస్ కోమటి చేరువు,బైపాస్ రోడ్డు,జడ్పీహెచ్ఎస్ ఇంద్రనగర్,ప్రభుత్వ హైస్కూల్ మెదర్ రోడ్డు.



## పద్మ విభూషణ్ రామోజీరావుకి సిపిఐ ఘన నివాళి



వివరాలు 2లో



### రామోజీరావు స్మృతి
# మీడియాకు తీరని లోటు

**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీరావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు,జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన ఆయన జీవితం అందరికీ ఆదర్శం, నిరంతర శ్రమ, నిత్యం కొత్తదనం కోసం తపన, చెదరని ఆత్మస్తైర్యం, నిబద్ధత, క్రమశిక్షణ కలగలిసిన గొప్ప వ్యక్తి ఆయన అని కొనియాడారు. తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు

తరువాయి 2లో



వివరాలు 3లో

## రామోజీరావు సేవలు మరువలేనివి

# పద్మవిభూషణ్ రామోజీరావుకి సిపిఐ ఘన నివాళి



**ప్రజాపక్షం/మహబూబాబాద్‌ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితి సమావేశం సందర్భంగా ఈ తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందిన ఈనాడు గ్రూప్ సంస్థల యజమాని పద్మ విభూషణ్ రామోజీరావుకి సిపిఐ పట్టణ సమితి సమావేశం ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి డి.విజయసారథి మాట్లాడుతూ, పత్రిక రంగంలో కళా రంగంలో సామాజిక సేవలలో ప్రజలందరికీ సుపరిచితమైన వ్యక్తి రామోజీ రావు అని కొనియాడారు. దేశంలో అనేక సేవా కార్యక్రమాలు చేసిన మహనీయుడు అని కొనియాడారు తొలితరం కమ్యూనిస్టులటో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ఆయన మరణం తీరని లోటని అన్నారు. పత్రికా రంగంలో టీవీ రంగంలో ఎంతోమంది వేలాది లక్షలాది మంది కార్మికులకు రామోజీ రావు సంస్థల వల్ల ఉపాధి అవకాశాలు లభించాయని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ళ సాంబలక్ష్మి, నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, కేదాసు రమేష్ మాలోతు రవీందర్, ఆబోతు అశోక్, మహమూద్, జలగం ప్రవీణ్, వంకాయలపాటి చిరంజీవి, చితిరాల జ్ఞానేశ్వర్, నాగలి యాకమ్మ, తోట రాజకుమారి పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి మీడియాకు తీరని లోటు

(మొదటిపేజీ తరువాయి)

చిరస్మరణీయలని, పత్రిక, టీవీ, సినిమా తదితర రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వకారణం అని పేర్కొన్నారు. రామోజీరావు కుటుంబానికి, రామోజీ సంస్థల ఉద్యోగులకు సీపీఐ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నామని వారు తెలిపారు.

## బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శనివారం రోజున ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లం ఆధ్వర్యంలో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామంలోని వీధివీధిన బడిబాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బడిడు పిల్లలను బడిలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామంలో 415 పిల్లలు ఖాళీగా ఉండకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారని, ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు ఉచిత విద్య ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం రెండు జతల డ్రెస్సులు నాణ్యమైన విద్య క్వాలిఫైడ్ టీచర్లతో మంచి విద్యను అభ్యసిస్తున్నారని పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాలకిషన్, రాజయ్య, సంజీవ్, అంగన్వాడి టీచర్లు మంజుల, మహిళలు అనుషవ్వ సుగుణ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/పాలకుర్తి:** సీపీఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తండ్రి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ ఎల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాత్మ ఫ్రెండ్స్ సభ్యులు పోతుగంటి నరసయ్య, చిదురాల కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుణ్ణి ఆదుకోవాలి



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల మండలంలోని నిడిగొండ యూ టర్న్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న మండలంలోని కన్నయపల్లి గ్రామానికి చెందిన మంతపురి బాలస్వామి తలకు తీవ్ర గాయాలు కాగా అతన్ని హైధరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా వెంటనే అక్కడి వైద్యులు బ్రెయిన్ సర్జరీ చేసి ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. అసలే పేదరికం వారిని వెంటాడుతుంటే బాధితుని తల్లి అప్పటికే మృతిచెందగా, తండ్రి వృద్ధాప్యంతో ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితి. ప్రస్తుతం బాలస్వామి తమ్ముడు ఒక్కడే ఆసుపత్రి వద్ద ఉండి అన్నను చూసుకుంటున్నాడన్న విషయం తెలుసుకున్న ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రచ్చ సోమనాథ్ శనివారం నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితుణ్ణి పరామర్శించారు. అనంతరం బాధితుని తమ్మునితో ఆయన మాట్లాడారు. నిమ్స్‌లో బాలస్వామికి వైద్యం అందిస్తున్న తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి పరిస్థితి వచ్చినపుడే మనం భయపడకుండా ధైర్యంగా ఉండి పరిస్థితులను ఎదుర్కోవాలని అతనికి నచ్చజెప్పారు. కడు పేదరికంలో ఉన్న వారిని విధి వైపరీత్యం వెంటాడుతుండగా దయాగుణం కలిగిన దాతలు ఎవరైనా అతనికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సోమనాథ్ కోరారు.

## సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోలీసులు ఫోన్ రికవరీ



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ల విషయంలో గత కొంత కాలంగా కాళేశ్వరం పోలీసులు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ సేవలు అందిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజుల క్రితం కాటారం మండలం కొండంపేట గ్రామానికి చెందిన బాలసంపత్ రావు అనే వ్యక్తి తన సామ్ సంగ్ స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కాళేశ్వరం ఎస్ఐ భవానీ సేన్ సిఐఈఆర్ పోర్టల్ ద్వారా ఫోనుకు సంబంధించిన ఐఎమ్ఈఐ నెంబర్ బ్లాక్ చేసి నాలుగు రోజుల్లో భూపాలపల్లికి చెందిన వ్యక్తి నుండి రికవరీ చేసి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో బాధితునికి అందజేసారు. కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా పోగొట్టుకున్న 20 నుండి 25 మొబైల్ ఫోన్లను ఎప్పటికప్పుడు రికవరీ చేసి బాధితులకు అప్పగించడంతో స్థానిక పోలీసుల సేవలను బాధితులు కొనియాడుతున్నారు.

## చేపలవేటకు వెళ్లి వ్యక్తి మృత్యువాత



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చేపల వలపు చుట్టుకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాజిపేట గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బాంచ రామచంద్రయ్య 58 సంవత్సరాలు శనివారం మృగశిర కార్తెను పురస్కరించుకొని, గ్రామ శివారులోని చెరువులోకి చేపలు వేటకు వెళ్ళగా ప్రమాదవశాత్తు చేపల వల కాళ్లకు చుట్టుకొని నీట మునిగి మృతి చెందాడు. మృతునికి భార్య లలిత కుమారులు బాలకృష్ణ, శ్రీకాంత్, కూతురు మంజుల ఉన్నారు. కుమారుడు బాలకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్ రెడ్డి తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నర్సాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృగశిర కార్తె రోజు గ్రామంలో చంద్రయ్య, మృతి చెందనంతో విషాద ఛాయలు అలముకున్నాయి.

## ప్రజాసంక్షేమం విస్మరించిన ప్రభుత్వం: దినేష్



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసినందున కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని బిజెవైఎం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నీలం దినేష్ డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణ కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచేందుకు తొలి కేబినేట్ సమావేశంలోనే హామీలన్నీ అమలు చేస్తామన్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని మండిపడ్డారు. గ్యారంటీలంటూ గారడీ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారురైతులకు 2లక్షల ఋణమాఫీ ఇంకా ఎప్పుడు చేస్తారని ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి అలవికాని హామీలు ఇచ్చిందని దుయ్యబట్టారు. ప్రజాగ్రహానికి గురికాక ముందే ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఢిల్లీ వెళ్లిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కేంద్రంలో మూడవసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపడుతున్న నరేంద్ర మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడుకొల్లూరి యోగానంద్ శనివారం ఢిల్లీకి వెళ్లారు. ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యురాలు పురందీశ్వరి, కిషన్‌రెడ్డి, సునీల్ బన్సల్, ఇతర బీజేపీ నాయకులను కలిసినట్లు తెలిపారు.

## హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన వితరణ



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని శ్రీ బాల వీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామ పురోహితులు దేశాయిపేట మెట్టురాముల శర్మ ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం చందన అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాధన అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో శనివారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడిడు పిల్లలను బడిలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామంలో డ్రాపోటు పిల్లలు ఉండకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉచిత చదువు మధ్యాహ్న భోజనం డ్రెస్సులు పాఠ్యపుస్తకాలు నాణ్యమైన విద్య క్వాలిఫైడ్ టీచర్లతో మంచి విద్యను అభ్యసిస్తున్నారని, పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్న, భీమ్లా, అంగన్వాడి టీచర్, జ్యోతి, ఆశ వర్కర్ రాణి, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** బాధిత కుటుంబానికి సుమన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కలకోట్ల రాజేష్, నరిగె రంజిత్ ఆర్థిక సహాయాన్ని అందించారు.ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామానికి చెందిన సిరికొండ జంపయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించి తమ ఉదారతను వారు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, శ్రీకాంత్, ప్రసన్న, రవి, విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీకి శ్రద్ధాంజలి ఘటించిన పత్రికా విలేకరులు

**ప్రజాపక్షం/నెక్కొండః** పత్రికా సంపాదకులు పత్రికా రంగానికి ఎనలేని సేవ చేసిన రామోజీరావు మృతి పట్ల వరంగల్ జిల్లా నెక్కొండ మండల పత్రిక విలేకరులు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన సేవలను కొనియాడారు. రామోజీరావుకు శ్రద్ధాంజలి ఘటించిన వారిలో సాక్షి కుడికాల సుధాకర్, ఈనాడు దాసరి శ్రీనివాస్, ప్రజాపక్షం దేసు లక్ష్మణ్, నేటిదాత్రి సంగని మధు, టిఎన్ఎన్ మోడెం సురేష్, జనం సాక్షి గన్ను కృష్ణ, దిశా శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ లక్ష్మణ్, అక్షరశక్తి కుసుమ శ్రీనివాస్, ప్రజా గొంతుక సుభాకర్, ఆంధ్రప్రభ రాజ్‌కుమార్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయాధికారి కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధిః** సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం రెండవ అంతస్తులో ఉన్న జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. జిల్లాలోని రైతులకు ఏలాంటి సమాచారం కోసమైనా పిర్యాదులు కోసం ,ఎరువులు, విత్తనాలు బ్లాక్ మార్కెట్లో అమ్మిన ,అధిక దరలకు విక్రయించిన కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్‌కి పిర్యాదు చేయవలెనని వీరు తెలిపారు. ఈ హెల్ప్ లైన్ నెంబర్ 08455 276456 తేది 9.6.2024 గంటల నుండి అందుబాటులో ఉంటుందని వారు తెలిపారు.

# రామోజీరావు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/హన్మకొండటౌన్ :** ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, పద్మవిభూషణ్ రామోజీ రావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం రామోజీ రావు పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్షర యోధుడు, పత్రికా రంగానికి నూతన ఒరవడిని సృష్టించిన గొప్ప మహానుభావుడు రామోజీరావు అని అలాంటి వ్యక్తి ఇక మన మధ్య లేరనే విషయం చెప్పడానికే చాలా బాధగా ఉందన్నారు. ఒక సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో ఎదిగిన గొప్ప దార్శినికుడు రామోజీరావు అని అన్నారు. మీడియా రంగంలో, సినిమా రంగంలో ఆయన అందించిన సేవలు మరువలేనివని, రామోజీరావుని కోల్పోవడం దేశానికి తీరని లోటని తెలిపారు.

## తెలంగాణ గొంతుకై కొట్లాడిన మల్లన్న గెలుపు హర్షణీయం



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ గొంతుకై కొట్లాడిన మల్లన్న తెలంగాణ వచ్చిన తరువాత బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనను ఎండగట్టి రాష్ట్ర ప్రజల గొంతుకై కొట్లాడిన మల్లన్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టబద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిపై విజయం సాధించడం హర్షనియమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శనివారం విలేకరులతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పట్టభద్రులు వారి ఓటు వేసి మల్లన్న కు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞత అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయి ప్రచారం చేసి, మిత్రపక్ష పార్టీల నాయకులు కార్యకర్తలు సైతం మల్లన్న గెలుపు కోసం ఎంతోగానో శ్రమించారని కొనియాడారు. పట్టబద్రుల ఆశయ సాధన కోసం అవసరాలకు అనుగుణంగా ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న పనిచేస్తారని తెలుపుతూ ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ఐవిఎఫ్ సేవలు విస్తృతం చేస్తాం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఇంటర్నేషనల్ వైశ్య ఫడరేషన్ ఆధ్వర్యంలో సేవలను మరింత విస్తృతం చేస్తూ దేశ విదేశాల్లో తమ శాఖల ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నట్లు ఐవిఎఫ్ జాతీయ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త అధ్యక్షతన జరిగిన జిల్లా వివిధ విభాగాల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలతో కలిసి ఆయన ప్రసంగించారు. పేద ఆర్యవైశ్యుల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా రాష్ట్రంలోని పేద ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం ప్రభుత్వ పథకాలను వర్తింపజేసే విధంగా కృషి చేస్తూనే నిరంతరం ఐవిఎఫ్ తోడ్పాటు నందిస్తుందని తెలిపారు. 26 రాష్ట్రాలలో 500 మందికి పైగా ఉన్నత విద్య కోసం రూ లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందజేయగా, రాష్ట్రంలో సైతం ఇప్పటి వరకు 40కి పైగా మంది ఆర్యవైశ్య విద్యార్థులను ఆదుకున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఐవిఎఫ్ ఆధ్వర్యంలో 12 వేల మందికి పైగా తాళి బొట్లు, పెళ్లి దుస్తులు అందజేసినట్లు తెలిపారు. అమెరికా వెళ్లే ఆర్యవైశ్య విద్యార్థులకు అక్కడి ఐవీఎఫ్ ఎన్ఆర్ఐ శాఖ పూర్తి సహకారం అందిస్తుందని, ప్రపంచ దేశాలలోని ఉన్నతంగా జీవిస్తున్న ఆర్య వైశ్యులు గ్రామీణ ప్రాంతాలలోని పేద ఆర్యవైశ్యులకు సహకారం అందించాలని కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వం సైతం పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి సహకరిస్తూ కళ్యాణ మండపాలకు స్థలాలు, నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా ఆర్యవైశ్య వ్యాపారులు చెల్లించే రూ లక్షల కోట్ల ట్యాక్స్‌తో ప్రభుత్వ పథకాలు కొనసాగుతుండగా, దాతృత్వం, సేవా భావం, త్యాగం ఒక వైశ్యులకే ఉంటుందని స్పష్టం చేశారు. వైశ్యులు ఐక్యంగా ఉంటూ రాజకీయంగా ఎదిగి హక్కులు సాధించుకోవాల్సి ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్ గుప్త, జిల్లా యువజన ఎన్సీ సంతోష్ గుప్త, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాసనగొట్టు స్వప్న గుప్త, గజ్వేల్ శాఖ అధ్యక్షులు కైలాస ప్రభాకర్ గుప్త, యువజన విభాగం అధ్యక్షులు కొమురవెల్లి శ్రవణ్ గుప్త, మున్సిపల్ కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, ధార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి, కిరాణ వర్తక సంఘం అధ్యక్షులు సిద్ధి బిక్షపతి గుప్త, కాటన్ అండ్ గ్రేన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ గుప్త, ఐఎంఏ గజ్వేల్ శాఖ అధ్యక్షులు డాక్టర్ లింగం గుప్త, రాష్ట్ర నేతలు కొడిప్యాక నారాయణ గుప్త, నంగునూరి సత్యనారాయణ గుప్త, తోట బిక్షపతి గుప్త, గోలి సంతోష్ గుప్త, శివకుమార్ గుప్త, సంజయ్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు ఉంటేనే ల్యాండ్ సర్వే...

### తహసీల్దారు కార్యాలయం కేంద్రంగా వసూళ్లు మోసపోతున్న రైతులు






**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** దేశానికి రైతే వెన్నుముక కానీ వెంకటాపూర్ రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐ, సర్వేయర్ రైతులను మోసం చేస్తూ లక్షలు గుంజుతున్నారు. భూముల పర్యవేక్షణలో చురుకు పడితేనే పక్కకు ఉన్న వాళ్ళ తోటి గొడవలు జరుగుతున్నాయి. దాని ఆశగా తీసుకొని ఆర్ఐ, సర్వేయర్ రైతుల వద్ద రెండు దిక్కుల లక్షల గొలుసు ఉన్నారని, రైతు బొల్లవేన వీరస్వామి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి రైతులకు సాదా బైనామా అనే దాని పేరుతో రాష్ట్రంలో ప్రతి రైతుకు భూమి పట్టాలు ఇప్పించడం జరిగింది. అలా కొంత మంది రైతులు పట్టాలు రాకపోవడంతో తహసీల్దారు వద్దకు రైతులు పోయి నా భూమికి పట్టా కాలేదని అడుగుతున్నారు. అయినా గాని పట్టా ఆయన భూములకే కొందరు ఒకటే భూమిపై గొడవ కావడంతో ఏ పాసుబుక్కు పట్టా వచ్చిన రైతుల మీద కూడా కొంత మందికి గొడవ అవుతుంది. అది ఆశగా తీసుకున్న ఆర్ఐ సర్వేయర్ రైతుల వద్ద ఒక లక్ష నుండి రెండు లక్షలు వసూలు చేస్తూ సర్వేలు చేస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు ఎవరికి తెలయకుండా డబ్బులు వసూలు చేస్తూ రైతులు మోసం చేస్తున్నారు. అందువలన ఇరువర్గాల మధ్య డబ్బులు వసూలు చేస్తూ వారికి వారికే గొడవ పెడుతున్నారు. కానీ వారిద్దరు మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతుల వద్ద డబ్బులు తీసుకొని ప్రశాంతంగా ఉంటున్నారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేపట్టి వారిద్దరిపై చర్యలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల వద్ద లక్షల్లో డబ్బులు వసూలు చేస్తూ తప్పుడు పంచనామా ఇస్తున్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అనుభవం లేని సర్వేయర్ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. ఇది కూడా సమాజం అధికారులు పరిగణలోకి తీసుకొని చర్యలు తీసుకోవాలని రైతులు అంటున్నారు. .

## జాతీయ లోక్ ఆదాలత్ పరిష్కరించిన కేసులు 3059




**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధిః** జాతీయ న్యాయసేవాధికర సంస్థ ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వు మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మేన జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి భవాని చంద్ర అద్యక్షతన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి (సీనియర్ సివిల్ జడ్జీ ) బి. రమేష్ ఆద్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా జిల్లా కోర్టు సంగారెడ్డి ప్రాంగణంలో జాతీయ లోక్ ఆదాలత్ ఘనంగా నిర్వహించారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ సందర్భంగా జిల్లా జడ్జీ సమక్షంలో మూడు గంటలు రాజీ మార్గాన కలవడం జరిగినది. మొదట జంట సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుకు సంబందించిన కేసు ఎస్‌సి నెం. 126/41 కుమ్మరి సూర్యకాంత్, కుమ్మరి అనిత సదాశివపేట వాస్తవ్యులు , రెండం జంట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు కు సంబందించిన కేసు సిసి నెం 665/2022 సంత రాజీరెడ్డి ,స్పెషల్ ఏక్సైజ్ కోర్టు కి సంబందించి కేసు డివిసి నెం 13/2023 అనుష ,నాగరాజు పటాన్‌చెరు వాస్తవ్యులు ఈ మూడు జంటలకు కలవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని ఈలాంటి కుటుంబాలు తగాదాలు ఈ లోక్ ఆదాలత్ నందు పరిష్కరించటం వలన సమాజానికి మేలు చేసిన వాళ్లం అవుతామని తెలిపారు. ఈ జాతీయ లోక్ ఆదాలత్ నందు జిల్లా వ్యాప్తంగా వివిధ రకాలు కేసులు ,నష్టపరిహారం ఇప్పించడం జరిగింది. ఈ లోక్ ఆదాలత్ నందు జిల్లా జడ్జీ జి. భవాని చంద్ర మొదటి అదనపు జిల్లా జడ్జీ జయంతి రెండవ అదనపు జిల్లా జడ్జీ, కృష్ణా మూడవ అదనపు జిల్లా జడ్జీ సునీత రవీంద్రారెడ్డి, నాల్గవ అదనపు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ, లక్ష్మణ్ స్పెషల్ ఏక్సైజ్ కోర్డు తేజశ్రీ, బార్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వం తరపు న్యాయవాధి నర్సింగ్ రావు సీనియర్ న్యాయవాదులు కక్షి దారులు పాల్గొన్నారు.

## రామోజీ మృతి పట్ల ప్రగాఢ సంతాపము

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధిః** ఈనాడు గ్రూప్ సంస్థల అధిపతి పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత చెరకూరి రామోజీ రావు మృతి పట్ల రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన తన సంతాప సందేశములో రామోజీరావు ఈనాడు పత్రికతో ప్రజా చైతన్యానికి నాంది పలికి అక్షర యోధుడుగా నిలిచారన్నారు. అభిరుచి కలిగిన సినిమా నిర్మాతగా ఫిలిం సిటీ అధినేతగా వివిధ వ్యాపార సంస్థలను స్థాపించి వేలాది మందికి ఉద్యోగ ,ఉపాధి అవకాశాలను కల్పించి వ్యాపార రంగంలో ఎన్నో అద్భుత విజయాలను సాధించి విశిష్ట వ్యక్తిగా రామోజీరావు మరణం భాదకరమన్నారమని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రామోజీరావు మరణం తీరని లోటు అన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారిఆత్మ శాంతించాలని కోరుకుంటున్నారన్నారు.

## మూతబడిన పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తా



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలో విద్యార్థులు లేక మూతబడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి ప్రారంభిస్తామని జగదేవ్‌పూర్ మండల విద్యాధికారి ఉదయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఆలిరాజిపేట, నిర్మల్‌నగర్‌లో పాఠశాల భవనాలను పరిశీలించారు. ఆనంతరం ఎంఈఓ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల సంఖ్య తగ్గడంతో కొన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయని అన్నారు. రాష్ట ప్రభుత్వం ఆదేశాలు మేరకు మూతపడిన పాఠశాలలను పున: ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఆయా గ్రామాలలో తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విధ్యతో పాటు మధ్యాహ్న భోజన సౌకర్యం,ఉచిత పాఠ్యపుస్తాకాలు అందిస్తున్నందున తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపాలని కోరారు. అలాగే గ్రామాలలో ప్రభుత్వ బడుల బలోపేతం కోసం మహిళ సంఘాలతో పాటు, యువజన సంఘాలు తల్లిదండ్రులను చైతన్యం చేయాలని అన్నారు.